బస్సు యాత్ర సక్సెస్

వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రజలకు జరిగిన మేలు, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేసేందుకు నిర్వహించిన ప్రజా సాధికార బస్సు యాత్రకు అనూహ్య స్పందన లభించింది. పార్టీ శ్రేణులు, అభిమానులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యాత్రతో నియోజకవర్గం రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి.

- వైఎస్సార్‌సీపీ కార్యకర్తల్లో కొత్త జోష్



జనతాబజార్ నుంచి ర్యాలీగా వెళ్తున్న రాజన్న ఆటోనగర్ యూనియన్ సభ్యులు



బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్

దాబాగార్డెన్స్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు జరిగిన మేలును, సామాజిక న్యాయం, రాజ్యాధికారం పొందిన వైనాన్ని ప్రజలకు వివరించేందుకు వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార యాత్ర బుధవారం నియోజకవర్గంలో అట్టహాసంగా జరిగింది. డైమండ్ పార్క్ వద్ద ప్రారంభమైన ర్యాలీ టౌన్‌కొత్తరోడ్డు వద్ద సభా ప్రాంగణం వరకు కోలాహలంగా సాగింది. కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ, శిష్టకరణ కార్పొరేషన్ చైర్మన్ అనూష పట్నాయక్, నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ అప్పలకొండమ్మ, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూదనరావు, మైనార్టీ విభాగం నాయకుడు ఐహెచ్ ఫారూఖీ, బీసీ విభాగం అధ్యక్షుడు మన్యాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ నాయకుడు బోని శివరామకృష్ణ, కార్పొరేటర్లు ఉరుకిటి నారాయణ, కోడూరు అప్పలరత్నం, బిపిన్ కుమార్‌జైన్, తోట పద్మావతి, విల్లూరి భాస్కరరావు, మాసిపోగు మేరీ జోన్స్, చెన్నా జానకీరామ్, మహ్మద్ సాధిక్, కోడిగుడ్ల పూర్ణిమ, నియోజకవర్గ మండల అధ్యక్షులు కొల్లి సింహాచలం, పీతల వాసు, దొడ్డి బాపూ ఆనంద్, కర్రి నీలకంఠం, పార్టీ నాయకులు సనపల రవీంద్రభరత్, మారోజు శ్రీనివాస్, వడ్డాది దిలీప్, టేకీ శ్రీనివాస్, క్లస్టర్ ఇన్‌చార్జి కోన శంకర్, వివిధ వార్డుల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, గృహ సారథులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వివిధ సామాజిక సంఘాలు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌ను సత్కరించాయి.

క్యాడర్‌లో ఉత్సాహం..

అల్లిపురం : వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సుయాత్ర ఆ పార్టీ క్యాడర్‌లో కొత్త ఉత్సాహం నింపింది. బస్సుయాత్ర మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభం కావలసి ఉన్నా ఉదయం నుంచి వార్డుల్లో నాయకులు, కార్యకర్తలు హల్‌చల్ చేశారు. 32వ వార్డు అధ్యక్షుడు మూలే రామిరెడ్డి, 33వ వార్డు అధ్యక్షుడు రంథి గోపీకృష్ణ, 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ఆధ్వర్యంలో ర్యాలీ ప్రారంభించారు. అక్కడి నుంచి జై జగన్ అంటూ



33వ వార్డు అధ్యక్షుడు రంథి గోపి ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరిన మహిళలు

యాత్రకు మద్దతుగా భారీ బైక్ ర్యాలీ

జగదాంబ : ప్రజాసాధికార యాత్రకు రాజన్న ఆటో నగర్ యూనియన్ ప్రెసిడెంట్ పటాన్ ఖాజావలీ ఆధ్వర్యంలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. జీవీఎంసీ 35వ వార్డు జనతాబజార్ నుంచి రాజన్న ఆటోనగర్ యూనియన్ ప్రెసిడెంట్, సభ్యులు అయిదు వందలకు పైగా బైక్‌లపై ర్యాలీగా తరలి వెళ్లారు. రాజన్న ఆటోనగర్ సభ్యులు గౌరీశంకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మహానేత వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డికి నివాళి అర్పిస్తున్న స్పీకర్ తమ్మినేని, ఎమ్మెల్యే వాసుపల్లి ఇతర నాయకులు

ఏమ్మా.. వైద్యం బాగా అందుతుందా..



పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న గర్భిణిని పలకరిస్తున్న వై.వి.సుబ్బారెడ్డి

అల్లిపురం : ఏమ్మా.. వైద్యం బాగా అందుతుందా.. ఎవరైనా డబ్బులు అడుగుతున్నారా అని వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి కొబ్బరితోటలోని డాక్టర్ వైఎస్సార్ అర్బన్ క్లినిక్‌లో చికిత్స పొందుతున్న గర్భిణిని ఆప్యాయంగా పలకరించారు. అందుకు ఆమె అన్ని సౌకర్యాలు బాగున్నాయి సార్, ఎవరూ డబ్బులు అడగలేదని సమాధానం చెప్పింది. నూతనంగా ఏర్పాటు చేసిన పీహెచ్‌సీని ఆయన పరిశీలించారు. సిబ్బందితో సరదాగా మాట్లాడారు. సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా మనోరమా థియేటర్ వద్దకు యాత్ర చేరుకున్న సమయంలో ఆయన అక్కడ గల అర్బన్ హెల్త్ సెంటర్‌ను మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ చికిత్స పొందుతున్న వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి, వార్డు నాయకులు లండా రమణ, లింగం శ్రీనివాసరావు ఇతర నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

క్లుప్తంగా

నేడు సహస్ర తులసీదళార్చన

దాబాగార్డెన్స్ : కనకమహాలక్ష్మి దేవాలయంలో గురువారం ఉదయం 8 నుంచి 9 గంటల వరకు సహస్ర తులసిపూజ నిర్వహించనున్నారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,500 పూజా రుసుం చెల్లించి పాల్గొనవచ్చు. భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌కొత్తరోడ్డు శాఖ, అకౌంట్ నంబరు 080810011006691, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్ 0806091లో చెల్లించాలి. ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసిన భక్తులు వివరాలు, పూజ జరిపించాల్సిన వారి పేరు, గోత్ర నామాలు, పూర్తి చిరునామా 8985515989 నంబరుకు వాట్సప్ చేయాలి.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి



అండిబోయిన జశ్వంత్ (ఫైల్)

పెదగంట్యాడ: బస్సు ఎక్కుతూ జారి పడిన ఓ విద్యార్థి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. వివరాలివి.. పెదగంట్యాడ మండలం పెద కోరాడలో నివసిస్తున్న ఆటో డ్రైవర్ రాంబాబు, కనకమహాలక్ష్మి దంపతులకు ఒక కుమారుడు జశ్వంత్ (27), కుమార్తె తనూజ ఉన్నారు. యశ్వంత్ నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. రోజూ ఇక్కడి నుంచి ఆర్టీసీ బస్సులో కళాశాలకు వెళ్లి వస్తుంటాడు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం కళాశాల నుంచి ఇంటికి వచ్చేందుకు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద బస్సు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తూ కాలుజారి పడిపోయాడు. వెంటనే కేజీహెచ్‌కు తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

వివేకానంద సంస్థలో సేవా కార్యక్రమాలు



భోజనాలు వడ్డిస్తున్న వైద్యులు జహీర్ అహ్మద్, రమణమూర్తి

జగదాంబ : వివేకానంద సేవా సంస్థలో బుధవారం పేదలకు అన్నదానం జరిగింది. సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తండ్రి జ్ఞాపకార్థం సంస్థలో ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ జహీర్ అహ్మద్, కళా ఆస్పత్రి అధినేత డాక్టర్ పి.రమణమూర్తి హాజరై అన్నదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీ అద్విరాట్ అప్పలాచార్య బృంద సభ్యులు సంకీర్తనలు ఆలపించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

త్వరలో 108 సిబ్బందికి యూనిఫారం



అరబిందో ఆపరేషనల్ హెడ్ గంగాధర్‌ను సన్మానిస్తున్న 108 అధికారులు, సిబ్బంది

మహారాణిపేట : అరబిందో ఆధ్వర్యంలో నడుస్తున్న 108, 104 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాల సిబ్బందికి త్వరలో యూనిఫారం వస్తుందని ఆపరేషనల్ హెడ్ గంగాధర్ స్పష్టం చేశారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఆయన ఉమ్మడి విశాఖ జిల్లాల వాహనాల సిబ్బందితో బుధవారం సమీక్షించారు. క్షతగాత్రులను సకాలంలో రక్షించి ప్రాణాపాయం లేకుండా చూడాలని, త్వరలో మరిన్ని కొత్త వాహనాలు వస్తున్నాయని తెలిపారు. రోగుల వద్ద డబ్బులు తీసుకోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో 108 జిల్లా మేనేజర్ త్రినాథరావు, సిటీ కోఆర్డినేటర్ ఎం.సురేష్, ఫ్లీట్ మేనేజర్ జగ్గరాజు, అనకాపల్లి కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, 104 డీఎం సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలయాలు

గ్రామ స్వరాజ్యానికి చేయూత ఇచ్చేందుకు 2020 గణతంత్ర దినోత్సవం రోజున గ్రామ, వార్డు సచివాలయాల సేవలకు అంకుర్పాణ జరిగింది. నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సచివాలయాలు ప్రజల అవసరాలకు తగ్గట్లు అన్ని రకాల సేవలు అందిస్తున్నాయి. గ్రామ స్వరాజ్యానికి, సుపరిపాలనకు సచివాలయాలు పట్టుగొమ్మలుగా నిలుస్తున్నాయి. అట్టడుగు వర్గాలకు కూడా ప్రజా సంక్షేమం అందే విధంగా సచివాలయాల పనితీరు మెరుగైన రీతిలో తీర్చిదిద్దబడింది.

- సీఎం జగన్ మానస పుత్రికలు
- నిరంతరం ప్రజా సేవలోనే గ్రామ, వార్డు సచివాలయాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం



నియోజకవర్గంలోని కుమ్మరివీధి సచివాలయం



ప్రభుత్వ పథకాల జాబితా



వెంకటేశ్వరమెట్ట సచివాలయం

మహారాణిపేట: ప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలు అందించాలని జగనన్న ప్రభుత్వం నూతనంగా ఆవిష్కరించినదే సచివాలయ వ్యవస్థ. ప్రజా సంక్షేమానికి ఉద్దేశించి రూపుదిద్దిన సచివాలయాల నిర్మాణం సత్ఫలితాలు ఇస్తోంది. ప్రతి మూడు వేల మంది జనాభాకు ఒక సచివాలయం ఏర్పాటు చేశారు. ప్రజలకు సచివాలయాల ద్వారా స్థానిక పరిపాలన అందుబాటులోకి వచ్చింది. విశాఖ జిల్లాలో 607 గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేశారు. ఇందులో జీవీఎంసీ పరిధిలో 573 వార్డు సచివాలయాలు, గ్రామీణ ప్రాంతాల్లో 34 సచివాలయాలు ఉన్నాయి. మొత్తం వెరసి 607 సచివాలయాలు ప్రజలకు సేవలందిస్తున్నాయి. దక్షిణ అసెంబ్లీ నియోజకవర్గం జోన్–4లో 68 సచివాలయాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. 38వ వార్డు పరిధిలో టౌన్ హాలు దగ్గర చిన్నమ్మవారి వీధి (నెంబరు 195)లో మూడు వేల మంది జనాభాకు ఈ సచివాలయం సేవలందిస్తోంది.



2020 జనవరి 26న సచివాలయ వ్యవస్థ ఆవిర్భవించిన నాటి నుంచి 2022 వరకు సచివాలయంలో సేవలకు సంబంధించి ప్రజల నుంచి వివిధ పనుల నిమిత్తం దరఖాస్తులు తక్కువగా అందాయి. అయితే 2022 నుంచి నేటి వరకు వివిధ సేవలకు సంబంధించి ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం మీద రెండు లక్షల 20 వేలకు పైగా దరఖాస్తులు సచివాలయానికి అందాయి. 29 ప్రభుత్వ శాఖలకు చెందిన 526 సేవలు సచివాలయం ద్వారా అందిస్తున్నారు. పింఛన్లు, ఇళ్ల స్థలాల కోసం ప్రజల నుంచి ఉచితంగా దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. మిగిలిన కొన్ని సర్వీసులకు నామ మాత్రపు సర్వీసు చార్జీ వసూలు చేస్తున్నారు.

నియోజకవర్గంలో సచివాలయాలు..

చెంగల్రావుపేట, వెలంపేట, చిలకపేట, అంబుస రంగువీధి, బురుజుపేట, కొత్తరోడ్డు, రెల్లివీధి, జాలారిపేట, పంజా జంక్షన్ తదితర ప్రాంతాల్లో సచివాలయాలు ఉన్నాయి. ప్రతి మూడు వేల మంది జనాభాకు సచివాలయాన్ని నిర్మించి ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేశారు.

సచివాలయాల ఏర్పాటుకు..

నియోజకవర్గం పరిధిలో సామాజిక భవనాలు, ఇతర జీవీఎంసీ భవనాల్లో సచివాలయాలను ఏర్పాటు చేశారు. దీని కోసం భవనాలను ఆధునికీకరించారు. ఒక్కొక్క భవనానికి 5 నుంచి 10 లక్షల రూపాయల వరకు ఖర్చు చేశారు. అలాగే మౌలిక సదుపాయాల కల్పనకు కూడా ఖర్చు చేశారు. విద్యుత్, ఇంటర్‌నెట్, ఫర్నిచర్, ఇతర సదుపాయాల కోసం ఒక్కొక్క దానికి రెండు నుంచి నాలుగు లక్షల రూపాయలు ఖర్చు చేశారు



వినతులు స్వీకరిస్తున్న సచివాలయ సిబ్బంది

సచివాలయ సిబ్బంది ఇలా..

ప్రతి గ్రామ, వార్డు సచివాలయంలో సచివాలయ కార్యదర్శి, గ్రామ, వార్డు రెవెన్యూ అధికారి, ఏఎన్ఎం, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్–ఎడ్యుకేషన్ అసిస్టెంట్, ఇంజినీరింగ్ అసిస్టెంట్, మహిళా పోలీసు, గ్రామ సర్వేయర్, అగ్రికల్చర్ అసిస్టెంట్, హార్టీకల్చర్ అసిస్టెంట్, పశుసంవర్ధక సహాయకుడు, అవసరాన్ని బట్టి ఫిషరీస్ అసిస్టెంట్, సెరీ కల్చర్ అసిస్టెంట్ ఉంటారు. వార్డు పరిధిలో ఈ సిబ్బందితో పాటు వార్డు పారిశుద్ధ్య కార్యదర్శి, వార్డు ఎమినిటీస్, డిజిటల్ అసిస్టెంట్లు నియమితులయ్యారు.

ప్రభుత్వ పథకాలు..

ప్రభుత్వం తలపెట్టిన డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, పేదలందరికీ ఇళ్లు, రజకులు–నాయీ బ్రాహ్మణులు, టైలర్లకు ఆర్థిక సహాయం, జగనన్న 'అమ్మ ఒడి'పథకం, బియ్యం కార్డు, వైఎస్సార్ పింఛను కానుక, వైఎస్సార్ కాపు నేస్తం, జగనన్న 'విద్యా దీవెన', జగనన్న 'వసతి దీవెన', వైఎస్సార్ రైతుభరోసా, పీఎం కిసాన్ వంటి ఈ తొమ్మిది ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన సమాచారంతో రూపొందించిన పోస్టర్లు ప్రతి గ్రామ, వార్డు సచివాలయం వద్ద ఏర్పాటు చేశారు. వైఎస్సార్ మత్స్యకార భరోసా, వైఎస్సార్ నేతన్న నేస్తం పథకాలకు సంబంధించిన పోస్టర్లు ఆయా పథకాలను అమలు చేస్తున్న గ్రామాల్లోని సచివాలయాల్లో ఏర్పాటు చేశారు. అలాగే వివిధ పథకాలకు సంబంధించి అర్హులు, అనర్హుల జాబితాలను కూడా సచివాలయాల్లో ఏర్పాటు చేస్తున్నారు.

నియోజకవర్గంలో సచివాలయాలు :	68
ఒక్కొక్క సచివాలయం ద్వారా సేవలు :	3 వేల మందికి (సుమారుగా)
సచివాలయం ఏర్పాటు/ఆధునికీకరణకు :	రూ. 5 నుంచి రూ. 10 లక్షలు
సేవల వివరాలు :	29 ప్రభుత్వ శాఖలకు చెందిన 526 సేవలు
సచివాలయాల కార్యదర్శులు :	450 మంది
సచివాలయాల వలంటీర్లు :	1120 మంది

అన్ని ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం..



ప్రభుత్వ పథకాలకు సంబంధించి అన్ని సేవలను సచివాలయం ద్వారా అందిస్తున్నాం. పింఛను గాని, కొత్త రేషన్ కార్డు గాని, ఇళ్ల స్థలాల కోసం సచివాలయంలో దరఖాస్తు చేయాలి. స్థలాల క్రమబద్ధీకరణకు సచివాలయంలోనే దరఖాస్తులు అందజేయాలి.

–పి.జి.గణేష్ కుమార్, వార్డు పరిపాలన కార్యదర్శి, చిన్నమ్మవారివీధి సచివాలయం, 38వ వార్డు

అందుబాటులో సచివాలయం..



అందుబాటులో సచివాలయాలు ఉండడంతో సంతోషకరం. గతంలో అయితే ప్రతి చిన్న పనికి తహసీల్దార్, కలెక్టరేట్, జీవీఎంసీ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేది. పనుల కోసం రోజుల తరబడి తిరిగే వాళ్లం. కాని నేడు మా ఇంటి పక్కనే ఉన్న సచివాలయానికి వెళ్తున్నాం. చక్కటి సేవలను ప్రజలకు అందించిన సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం.

– కొలగాడి కనక ప్రసాద్, గాజులవారివీధి, టౌన్‌హాలు రోడ్డు

ఎన్నో సేవలు పొందాం..



సచివాలయ వ్యవస్థ ద్వారా ఎంతో లాభం పొందాం. నా భర్తకు కిడ్నీ సమస్య ఉండేది. వలంటీర్లు మా ఇంటికి వచ్చి నెలనెల పింఛను ఇచ్చేవారు. నా భర్త అనారోగ్యం వల్ల నేను బయటకు వెళ్లడం కష్టంగా ఉండేది. కిడ్నీ సమస్య తీవ్రం కావడంతో నా భర్త చనిపోయారు. ఇప్పుడు నాకు వితంతు పింఛన్ కూడా ఇస్తున్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఎంతో రుణపడి ఉంటాను.

– ఓనుము స్వప్న, కంచరవీధి, కొత్తరోడ్డు

ప్రభుత్వానికి ధన్యవాదాలు..



ప్రజలకు సచివాలయ వ్యవస్థ ఎన్నో సేవలందిస్తోంది. ఎలాంటి పని కోసం అయినా మా ఇంటి సమీపంలోని సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకుంటున్నాం. అక్కడి సిబ్బంది, వలంటీర్లు ఏం అడిగినా సమాచారం ఇస్తున్నారు. ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం.

– పినాపల్లి శివకుమార్, చిన్నంవారివీధి, టౌన్‌హాలు రోడ్డు

మా ఇంటికి వచ్చి పింఛను ఇస్తున్నారు..



నా వయస్సు 66 సంవత్సరాలు. సచివాలయ సిబ్బంది, వలంటీర్ మా ఇంటికి వచ్చి నాకు వృద్ధాప్య పింఛను ఇస్తున్నారు. గతంలో పింఛను కోసం ఎంతో తిరిగాను. కానీ పింఛన్ మంజూరు కాలేదు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక పింఛన్ మంజూరు అయింది. సచివాలయ సిబ్బంది ఆ పింఛన్ ఇంటికి తీసుకొచ్చి ఇస్తున్నారు. చాలా సంతోషంగా ఉంది. ప్రభుత్వానికి ఎంతగానో రుణపడి ఉంటాను.

–ఎ.రామాయమ్మ, బొబ్బిలివారి వీధి, చెంగల్రావుపేట

అట్టహాసంగా మత్స్యకార దినోత్సవం



రేలా రేలారే మురళీ టీమును అభినందిస్తున్న సంఘం వ్యవస్థాపకుడు ఎల్లాజీ తదితరులు

దాబాగార్డెన్స్ : ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లిపల్లి ఎల్లాజీ నేతృత్వంలో నిర్వహించిన ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు అట్టహాసంగా సాగాయి. మత్స్యకారుల ఆచార సాంప్రదాయాలు ప్రతిబింబించేలా జాలారి బాగోతం నృత్యరూపకం, చిడతలు, తప్పెటగుళ్లు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వేలాది మంది మత్స్యకారులకు అన్నదానం, వందలాది మంది మత్స్యకార మహిళలకు మాజీ కార్పొరేటర్, మత్స్యకార నాయకుడు చింతపల్లి పోతురాజు చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అల్లిపల్లి ఎల్లాజీ మాట్లాడుతూ ఇటీవల ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై విచారం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్పందించి బోట్లు కాలిపోయిన యజమానులకు 80 శాతం మేర నష్టపరిహారం అందజేస్తున్నట్టు ప్రకటించడం అభినందనీయమన్నారు. పలువురు మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా నిత్య కల్యాణం



మాంగల్యధారణ ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి బుధవారం నిత్యకల్యాణం విశేషంగా జరిగింది. ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్ఠింపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, సంకల్పం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

రసాయన పరిశ్రమల్లో భద్రతపై సెమినార్

మురళీనగర్: కంచరపాలెంలోని ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్ కాలేజీలో బుధవారం రసాయన పరిశ్రమల్లో భద్రతపై లాస్ట్ ఇయర్ విద్యార్థులకు ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ రిటైర్డ్ జనరల్ మేనేజర్(ప్రాజెక్ట్ సేఫ్టీ) డా ఎ.ఎ.గిరినాథన్ గెస్ట్ ఫ్యాకల్టీగా మాట్లాడుతూ కెమికల్ పరిశ్రమల్లో తీసుకోవలసిన భద్రతల గురించి వివరించారు. పరిశ్రమల్లో అనుసరించాల్సిన కేస్ స్టడీస్, ప్రమాదాలను నివారించే పలు పద్ధతులను తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.రమణ, డాక్టర్ బి.వి.లక్ష్మణరావు, ఎ.వరహాలు, కెమికల్ ఇంజినీరింగ్ లాస్ట్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.